ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లులు సీజ్

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

మిర్యాలగూడ, నవంబర్ 11: రైతుల ధాన్యానికి మద్దతు ధర ఇవ్వకపోతే మిల్లులను సీజ్ చేస్తామని అదనపు కలెక్టర్ బి.శ్రీనివాస్ హెచ్చరించారు. సోమవారం వేములపల్లి మండలంలోని రైస్ మిల్లును ఆయన తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అక్కడి రైతులు ధాన్యం ధర తక్కువగా వేశారని చెప్పడంతో మిల్లు యజమానిని పిలిచి మద్దతు ధర ఇవ్వాలని ఆదేశించారు. తేమ శాతం ఎంత ఉన్నప్పటికీ తప్పనిసరిగా మద్దతు ధర ఇవ్వాలని, అలా కాకుండా ధర తగ్గించి ఇస్తే మిల్లుల్లో ఉన్న ధాన్యాన్ని స్వాధీనం చేసుకొని మిల్లును సీజ్ చేస్తామన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ మాట్లాడుతూ ప్రతిరోజు మిల్లుల్లో ధాన్యం కొనుగోలు వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలని, వాటిని తమకు అందించాలని ఆదేశించారు. ధాన్యానికి తక్కువ ధర ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం అవంతీపురం మార్కెట్‌యార్డులో రైస్ మిల్లర్స్ అసోసియేన్ ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ డీఎం హరీశ్, ఏడీఏ దేవ్‌సింగ్, తాసీల్దార్ హరిబాబు, సివిల్ సప్లయ్ డీటీ జావిద్, ఆర్ఐ రామకృష్ణ, మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణాచౌదరి, గుడిపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం సేకరణలో చురుకైన పాత్ర పోషించాలి

● ఏఈఓల సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, నవంబర్ 11: వానకాలం సీజన్‌కు సంబంధించిన ధాన్యం సేకరణలో వ్యవసాయ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో ఏఈఓలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వం అందించే మద్దతు ధరను ప్రతి రైతుకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు పచ్చి ధాన్యం కాకుండా ఆరబెట్టి మార్కెట్‌కు తీసుకొచ్చేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. కొన్న ధాన్యాన్ని ఎప్పడికప్పుడు మిల్లులకు రవాణా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వర్షం వల్ల ధాన్యం తడువకుండా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం సన్న రకం ధాన్యం నిర్ధారణపై ప్రభుత్వం సరఫరా చేసిన క్యాలిపర్స్‌పై శిక్షణ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్, డీఏఓ శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

గ్రీవెన్స్‌లో ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. సోమవారం ఆమె గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఆయా శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గిరిజన ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించలని ఆదేశించారు.

18 ఏండ్లలోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు

● సీనియర్ జడ్జి దీప్తి

కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్జి దీప్తి

నల్లగొండ, నవంబర్ 11:చట్ట ప్రకారం 18 ఏండ్ల లోపు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని డీఎల్ఎస్ఏ కార్యదర్శి, సీనియర్ జడ్జి దీప్తి అన్నారు. పాన్ ఇండియా చైల్డ్ లేబర్ రెస్క్యూ రీహాబిటేషన్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీటీ మార్కెట్‌లో దుకాణాల యాజమాన్యాలకు బాల కార్మిక వ్యవస్థపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన సామాజికి బాధ్యతగా భావించి చిన్న పిల్లలను పనిలో పెట్టుకోకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలందరూ పాఠశాలకు వెళ్లి చదువుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అరుణ, లేబర్ ఆఫీసర్ రాజు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ చింత కృష్ణయ్య, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ గణేశ్, సందీప్, లింగయ్య పాల్గొన్నారు.

పోలీసు సిబ్బంది సంక్షేమానికి కృషి

● మెగా హెల్త్ క్యాంపు ప్రారంభోత్సవంలో ఎస్పీ శరత్‌చంద్రపవార్

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, నవంబర్11 : పోలీసుల ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందికి పలు ప్రైవేటు ఆస్పత్రుల సహకారంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు విధులతోపాటు ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ హెల్త్ క్యాంపులో సుమారు 200 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములునాయక్, డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, ఐఎంఏ నాయకులు డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు, డీఎస్పీలు రమేశ్, శివరాంరెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, డాక్టర్లు శ్రీధర్, సల్మాన్, రమేశ్, మాత్య, నరహరి, డ్రంగ్ అండ్ కెమిస్ట్ అధ్యక్షుడు చిలుకూరి పరమాత్మ, సీఐలు డానియల్ కుమార్, సైదులు, రాజశేఖర్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, హరిబాబు, సంతోశ్, సూరప్ప నాయుడు, పోలీస్‌అధికారుల సంఘం నాయకులు జయరాజు పాల్గొన్నారు.

బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణ

సోమవారం గ్రీవెన్స్‌డే సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఫిర్యాదులు స్వీకరించారు. సుమారు 30 ఫిర్యాదులు రాగా పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

కొబ్బరి కాయల విక్రయానికి 14న బహిరంగ వేలం

రామగిరి, నవంబర్ 11: నల్లగొండ పానగల్‌లోని ఛాయా సోమేశ్వరాలయం వద్ద కొబ్బరి కాయలు, లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయానికి ఈ నెల 14న బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ రాపోలు బాలకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు రూ.10వేల డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని సూచించారు. పూర్తి వివరాలకు ఆలయంలో సంప్రదించాలని కోరారు.

నేడు నల్లగొండలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, నవంబరు 11: విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించే పనులు చేపడుతున్నందున మంగళవారం ఉదయం 8.30 గంటల నుంచి 11.30 వరకు జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పకాశంబజార్, జిల్లా కోర్టు, రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏరియా, మున్సిపాలిటీ కార్యాలయం, పద్మావతికాలనీ, క్రాంతినగర్, రామ్‌నగర్, మహిళాప్రాంగణం, మిర్యాలగూడరోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

అబుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి

● వీసీ అల్తాఫ్ హుస్సేన్

ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ రవి

రామగిరి, నవంబర్ 11 : భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో విద్యార్థులు తమ లక్ష్యసాధనకు ముందుకు సాగాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ సూచించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 147వ జయంతిని పురస్కరించుకొని ఎంజీయూలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భారత స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆజాద్ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి కృషి చేశారన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.మద్దిలేటి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే వేముల వీరేశం

చెరువులో చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, నవంబర్ 11 : మత్స్యకారుల, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం నకిరేకల్ పెద్ద చెరువులో చేప పిల్లలను విడుదల చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి కోసం ప్రభుత్వం చెరువుల్లో ఉచితంగా చేప పిల్లలను వదులుతున్నదన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం.చరిత, మున్సిపల్ చైర్మన్ రజితా శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ కనుకు వెంకటనారాయణ, జిల్లా డైరెక్టర్లు తవిడబోయిన అజయ్‌కుమార్, కోట్ల సైదులు, చెన్నబోయిన వీరయ్య, సంఘం అధ్యక్షుడు నర్సింహ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే బాలూనాయక్

జ్యోతి వెలిగించి క్రీడాపోటీలను ప్రారంభించిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

డిండి, నవంబర్ 11 : విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సాఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న జోనల్ స్థాయి క్రీడాపోటీలను జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు త్వరలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం డిండి ప్రాజెక్టులో చేపపిల్లలను వదిలారు. మండల కేంద్రంలోని ఐటీఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకన్న, తాసీల్దార్ ఆంజనేయులు, ఎంఈఓ గోప్యానాయక్, జీసీఓ అర్జున్ ప్రసాద్, ప్రిన్సిపాల్ శిరీష, వివిధ పాఠశాలల పీఈటీలు, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునామాధవరెడ్డి, దొంతునేని వెంకటేశ్వర్‌రావు, రాజేశ్‌రెడ్డి, మత్స్య సొసైటీ అధ్యక్షుడు కాశన్న, పీఏసీఎస్ చైర్మన్ నాగార్జున్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

వికారాబాద్ కలెక్టర్‌పై దాడి హేయం : టీజీవోస్, టీఎన్‌జీవోస్

● నేడు నల్లబ్యాడ్జీలతో విధులకు

నిడమనూరు :నిరసన తెలుపుతున్న రెవెన్యూ సిబ్బంది

నీలగిరి, నవంబర్11 : విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిపై కొంతమంది రైతులు దాడి చేయడాన్ని తెలంగాణ గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు సోమవారం టీజీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాసన శ్రీనివాస్, జె.బాలరాజు రెడ్డి, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగిళ్ల మురళి, బేజాల శేఖర్‌రెడ్డి వేర్వురు ప్రకటనలు విడుదల చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలను ప్రజలకు చెరవేయడంలో వారధిగా పనిచేస్తున్న అధికారులపై దాడులు చేయడం హేమమైన చర్య అని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులపై దాడికి నిరసనగా మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలుపాలని సంఘం నేతలు పిలుపునిచ్చారు.

రెవిన్యూ సిబ్బంది నిరసన

నిడమనూరు : వికారాబాద్ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కాడ ప్రత్యేకాధికారి, కొడంగల్ తాసీల్దార్‌పై గ్రామస్తులు దాడి చేయడాన్ని మండల రెవెన్యూ సిబ్బంది ఖండించారు. సోమవారం రెవెన్యూ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ కృష్ణయ్య, ట్రేసా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు సందీప్, సిబ్బంది శ్రీను, రాములమ్మ, అనిల్, సైదమ్మ పాల్గొన్నారు.

దొంగతనం కేసులో ఒకరికి రిమాండ్

నల్లగొండ సిటీ, నవంబరు 11 : కనగల్ మండల కేంద్రంలో ఇటీవల జరిగిన దొంగతనం కేసులో నిందితుడిని సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కనగల్ ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు. నెల రోజుల క్రితం కనగల్ మండల కేంద్రానికి చెందిన ముద్దం నాగరాజు ఇంటికి వేసిన తాళాన్ని పగుల గొట్టి బీరువాలో ఉన్న తులంన్నర బంగారం, రూ.22 వేల నగదును దొంగిలించారు. ఈ కేసులో మండల కేంద్రానికి చెందిన రాయల రామకృష్ణను అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. అతడి వద్ద నుంచి తులంన్నర బంగారంతో పాటు రూ.2500 నగదు, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

జాతీయస్థాయి ఖోఖో పోటీలకు గురుకుల విద్యార్థిని

విద్యార్థులను అభినందిస్తున్న ఆర్సీ సంధ్య

నల్లగొండ రూరల్, నవంబర్ 11 : నల్లగొండ పట్టణంలోని మహాత్మా జ్యోతి రావుపూలే బీసీ గురుకుల విద్యార్థినులు శ్రీకావ్య పటేల్, చందన జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ఆర్సీఓ సంధ్య తెలిపారు. సోమవారం విద్యార్థినులను అభినందించి మాట్లాడారు. ఈ నెల 8 నుంచి 10 వరకు ఖమ్మంలోని కల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టు తరపున ఆడిన విద్యార్థినులు ప్రతిభ కనబర్చడంతో వారిని రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. డిసెంబర్ 5 నుంచి 8 వరకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో జరుగనున్న ఎస్‌జీఎఫ్ అండర్ -17 బాలికల జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో వారు పాల్గొనన్నుట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏటీపీ సంధ్యారాణి, పీఈటీ నాంగేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

● ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కోడి పిల్లలు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు

కట్టంగూర్, నవంబర్ 11 : స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు సూచించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మండలంలోని అయిటిపాముల, మునుకుంట్ల, బొల్లేపల్లి, ఈదులూరు. ముత్యాలమ్మగూడెం గ్రామాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలకు సోమవారం వెలుగు కార్యాలయంలో నాటుకోడి పిల్లలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీఓ చింతమల్ల చలపతి, ఏపీఎం కస్పరాజు సైదులు, సీసీలు కారింగ్ శంకర్, వెంకన్న, మల్లేశ్వరి, శాంతి, ఇందిరా, మండల సమాఖ్య అధ్యక్షురాలు చైతన్య, మహిళలు పాల్గొన్నారు.

కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్

● ఎంజీయూ ప్రొఫెసర్ ఆకుల రవి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఆకుల రవి

రామగిరి, నవంబర్ 11: కామర్స్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉందని, వారు సంబంధిత సబ్జెక్టులో నైపుణ్యం పెంచుకోవాలని ఎంజీయూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ హెచ్ఓడీ ప్రొఫెసర్ ఆకుల రవి సూచించారు. నల్లగొండలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఈ సంవత్సరం బీకాం కోర్సులో చేరిన విద్యార్థులకు సోమవారం స్వాగతోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీకాం కోర్సు చదివే విద్యార్థులకు లభించే అవకాశాలపై వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు అలరించాయి. ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, కామర్స్ అధ్యాపకులు సాలయ్య, అమరావతి, రాజు, కోసునోజు రవిచంద్ర, నగేశ్ పాల్గొన్నారు.

రైతుల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయాలి

● సీపీఎం రాష్ట్ర నాయకుడు వీరారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

శాలిగౌరారం/కేతేపల్లి, నవంబర్ 11 : రైతులు పండించిన ధాన్యాన్ని మొత్తం మద్దతు ధరకు కొనుగోలు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం శాలిగౌరారం, కేతేపల్లి మండల కేంద్రాల్లోని పార్టీ కార్యాలయాల్లో జరిగిన పార్టీ మండల మహాసభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మిల్లర్ల సమస్యలను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందాల ప్రమీల, కల్లూరి లింగయ్య, మక్క బుచ్చిరాములు, జగన్, వెంకన్న, రమేశ్, రాంరెడ్డి, డెంకెల లింగయ్య, అంజి, కేతేపల్లిలో నాయకులు బొజ్జ చినవెంకులు, సీహెచ్.లూర్థుమారయ్య, ఏళ్ల అశోక్‌రెడ్డి, ఎల్.రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాళం వేసిన ఇండ్లల్లో చోరీ

నార్కట్‌పల్లి, నవంబర్ 11 : మండల కేంద్రం సమీపంలో ఉన్న సన్‌షైన్ కాలనీలో తాళం వేసిన ఇండ్లల్లోకి ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బంగారం, నగదు ఎత్తుకెళ్లారు. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సన్‌షైన్ కాలనీలో నివాసముంటున్న శేషగిరిరావు, రచన తమ ఇంటికి తాళం వేసి హైదరాబాద్‌కు వెళ్లారు. ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. బీరువాలోని నాలుగు తులాల బంగారు నగలు, రూ.40 వేలు ఎత్తుకెళ్లారు. మరో రెండు ఇండ్లలో కూడా తాళాలు పగులగొట్టి లోనికి వెళ్లినప్పటికీ ఎలాంటి వస్తువులు ఎత్తుకెళ్లలేదు. సోమవారం ఉదయం బాధితులు వచ్చి చూడగా ఇంటి తాళం పగులగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. డీఎస్పీ శివరామిరెడ్డి, సీఐ నాగరాజు, ఎస్ఐ క్రాంతికుమార్ కాలనీకి వచ్చి పరిశీలించారు. క్లూస్‌టీంతో ఆధారాలు సేకరించారు. కాలనీ సూపర్‌వైజర్ శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కొప్పోల్ గ్రామంలో..

గుర్రంపోడు : మండలంలోని కొప్పోలు గ్రామానికి చెందిన అవుల వెంకన్న ఆదివారం ఇంటికి తాళం వేసి వేరే గ్రామానికి వెళ్లాడు. రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి లోనికి ప్రవేశించారు. ఇంట్లో ఉన్న రూ.1.92 లక్షలు, 4 తులాల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పి.మధు తెలిపారు.

బీసీ రిజర్వేషన్ల పెంపునకే సమగ్ర కులగణన

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

నల్లగొండ రూరల్, నవంబర్ 11: రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న సమగ్ర కులగణన కేవలం బీసీ రిజర్వేషన్ల పెంపు కోసమేనని ఈ విషయంలో ప్రజలు సందేహాలకు తావు ఇవ్వకుండా ఇంటింటి సర్వేలో పాల్గొనాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని గౌడ సంఘం కమ్యూనిటీహాల్లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు అధ్యక్షతన జరిగిన కులగణన చైతన్య సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సమగ్ర సర్వే చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులను కొంత మంది కులగణన వ్యతిరేకులు ఇబ్బందులు కలిగిస్తున్నారని, వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కులగణనపై ప్రజలను చైతన్యం చేసేందుకు అలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు 15 రోజుల పాటు కులగణన చైతన్య సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, కంది సూర్యనారాయణ, సోమమల్లయ్య, శంకర్, రమేశ్, మధు, జనార్దన్ రాజు, నరసింహ, నకిరేకంటి కాశయ్యగౌడ్, రాములు, భిక్షమయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సీపీఎం తిప్పర్తి మండల కార్యదర్శిగా భిక్షం

తిప్పర్తి, నవంబర్ 11: సీపీఎం మండల కార్యదర్శిగా మన్నెం భిక్షం మరోమారు ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన సీపీఎం మండల మహాసభలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల కమిటీ సభ్యులుగా నన్నూరి వెంకటరామ్ రెడ్డి , భీమగాని గణేశ్, గండమళ్ల రాములు, చెనగోని వెంకన్న, ఆకటి లింగయ్య, దొంగరి వెంకన్న, పోకల శశిధర్, జంజరాల సైదులు, జంజరాల ఉమ, మంత్రాల మంగమ్మ, మాలి భార్గవి ఎన్నికయ్యారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

త్రిపురారం, నవంబర్ 11: మండల కేంద్రంలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా కోఆపరేటీవ్ అధికారి పత్యానాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.మురళి తనిఖీ చేశారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. వారి వెంట చైర్మన్ జయరాంనాయక్, డైరెక్టర్లు సైదులు, గాసీరాం, సిబ్బంది ఉన్నారు.

నేడు మునుగోడులో దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

మునుగోడు, నవంబర్,11:మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మంగళవారం నిర్వహించనున్నట్లు కురమ యువ చైతన్య సమతి నాయకులు తెలిపారు. కార్యక్రమానికి మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌డ్డితో పాటు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, తుల ఉమా, సరిత తిరుపతయ్య, ఎగ్గె మల్లేశం, క్యామ మల్లేశం, విశారదన్ మహారాజ్ హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. కురుమ కులస్తులు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వరిసాగుపై రైతులకు అవగాహన

రైతులకు విత్తనాలు అందిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

త్రిపురారం, నవంబర్ 11: గుర్రంపోడు మండలం పిట్టలగూడెం గ్రామానికి చెందిన 30 మంది షెడ్యూల్ కులాల రైతులకు కేవీకేలో ఉన్న జేజీఎల్ 24423 రకం వరి విత్తనాలను సోమవారం కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్రీనివాస్